సంయుక్త

సీరియల్ — బి. వి. కృష్ణమూర్తి

(శ్రీందేవి సంచిక తరువాయి)

తన సుందరమైన నీలాల నాళంలా మెత్తటి పరిణ పక్షుడపై అలిగిన మంచు స్ఫటికాలిని ఇట్టే తుడిచి నీళ్ళ, చేయడం అనుకున్నంత సులభంగా తోచలేదు ఆ రాత్రి చంద్రగుప్తునికి.

ఆమెను మరిచిపోవడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రం మరీ పూర్వకంగానే చేస్తున్నా ఫలితం లేదు.

ఈ ప్రయత్నంలో అతని ఆలోచనలు బరువెక్కినవి. వాటితో మస్తిష్కం బరువెక్కింది. దానితో కళ్ళూ, తెప్పలూ, మనస్సూ, శరీరమూ అంతా బరువెక్కి పోయినవి.

కాని, ఆమె రూపాన్ని మరిచిపోక పోవేది మాత్రం ఏమున్నది? ఆమె ఇప్పుడు తనకు భార్యవన్నది. ఆమె తన భర్తతో పోయింగా కాలం గడుపుతున్నది. ఆమె నిన్నటి తాను కాంక్షించడం మహాపరాధం. . .

ఈ మనస్సంక్షోభ మంతా ఏకమక్కటంగానే ఉన్నది.

అవును, ఆ నాడు తానే ఆమెను చూచాడు. తానే తన్మయుడయ్యాడు. తన మనస్సు మీదనే ఆమె ముగ్ధ మనోహరమూర్తి ముద్రితమైంది.

ఆమె శాండిల్య మహామునుల పాదాలకు అభివందనం చేసింది; ఆశీర్వాదం పొందింది. వెళ్ళి పల్లకీలో కూర్చుని వెళ్ళిపోయింది. తానే ఆమెను చూస్తూ శిలాప్రతిమలా ఉండిపోయాడు.

ఆమె ఒక్క నిమేష మాత్రం తనను చూచి ఉంటే?

ఈ ఆలోచన రాగానే అతని శరీరంలో ప్రతి అణువూ పులకరించింది. అతని హృదయంలో హరివిల్లు వింత వన్నెలతో విరిసింది.

ఆమె తనను చూచిఉంటే ఆమెకూ తన మీద ఇలాగే ప్రణయం ఉత్పన్నమై ఉండేదా? ఏమో? ఎవరు చెప్పగలరు?

ధ్రువదేవికి తన మీద ప్రేమ కలిగి ఉంటే ఈ రాజకీయ నటరంగంలో ఆమె పాత్ర కాగలిగి ఉండేదా? విశేష మహారాజు తన పుత్రిక మనోభీష్టానికి వ్యతిరేకంగా నడుచుకుని ఉండేవాడా?

ఈ ఆలోచనలన్నీ వ్యర్థమైన ఆలోచనలని తెలిసినా, అవి అతని మనసులో పరోపరంగా కెరటాల వలె కొట్టుకుంటున్నవి. ఇంక ఈ విషయాన్ని గురించి ఆలోచించకూడదు అని ఆనుక్షణమూ అనుకుంటూనే, పదేపదే అదే ఆలోచిస్తున్నాడు.

తనకు వాగవంశ కన్య కుబేర నాగతో వివాహం నిశ్చయమై పోయింది.

కుబేర నాగ అనమాన సౌందర్యవతి అట—ఇభరస్వామి ఉవాచ. చంద్రగుప్తుడు నిట్టూర్చి నవ్వుకున్నాడు.

ధ్రువదేవి సౌందర్యం కన్నా కుబేర నాగ సౌందర్యం గొప్పదా? అయి ఉండవచ్చు. కాని, అది తన మనస్సులో ధ్రువదేవి సౌందర్యం వలె మోహనరాగం ఆలపించగలదా?

చంద్రగుప్తుడు మళ్ళీ నవ్వుకున్నాడు.

హృదయస్పందనకూ, రాజకీయ చదరంగ శైలికీ పొంతన మెక్కడిది?

రాజకుమారుడుగా పుట్టడం ఎంత దురదృష్టం! తనకు స్వేచ్ఛ లేదు. సామాన్యుని వలె సర్వమూ త్యజించి ఎక్కడికైనా వెళ్ళిపోయే అవకాశమూ లేదు

తన భవితవ్యం అయోమయంగా ఉన్నది.

తను రాజు కాడు, కాలేడు. సముద్రగుప్త మహారాజు ద్వితీయపుత్రుడు, రాజకుమారుడు, రాజప్రతినిధి—అంతే. కాని, తాను మగధ సామ్రాజ్యానికి వెన్నెముక అట. శాండిల్య మహాముని ఉవాచ.

చంద్రగుప్తుడు మళ్ళీ నవ్వుకున్నాడు.

తన అన్న రామగుప్తుడు రాజు అయితే తాను అతనికి అంగరక్షకుడుగా ఉండి ఈ మగధ సామ్రాజ్యాన్ని రక్షించాలి. రామగుప్తుడు సింహాసనం అయిన తరవాత ఎలా ఉంటాడో తనకు తెలియదు అతని ధైర్య సాహసాలు పరికించే అవకాశం తనకు ఇంతవరకూ కలగలేదు.

తనకూ, రామగుప్తునికీ వయసులో ఆరు సంవత్సరాల వ్యత్యాసం ఉన్నది. తనకు కొంతలో కొంత లోకజ్ఞానం తెలిసేనరికి రామగుప్తుడు విద్యాభ్యాసానికి గురుకులానికి వచ్చేశాడు. తాను గురుకులానికి వచ్చేనరికి అతను చాలా పెద్దవాడుగా కనుపించాడు. తనకూ, అతనికీ ఆశ్రమంలో సన్నిహితత్వం కలిగే అవకాశం ఉండలేదు. తన తుది విద్యార్థులలో తాను ఉండడమూ, అతని సమ వయస్కులలో అతను ఉండడమూ జరిగింది.

ఇప్పుడు తమ పరిస్థితి ఈ విధంగా పరిణమించింది.

తమ తండ్రి అనంతరం రామగుప్తుడు సార్వభౌముడు. తాను మాత్రం—ఇద్దరూ ఒకే రక్తం పంచుకుని పుట్టినవారే కాని, ఇప్పుడు ఆ అనుబంధాన్ని పక్కకు నెట్టి, అధికారాల పరిధుల్లో నడుచుకోవాలి.

ఎందుకనో? ఇది తన అదృష్టమూ? తానుకూడా ఎందుకు రాజు కాకూడదు?

చంద్రగుప్తుడు మళ్ళీ నవ్వుకున్నాడు.

రాజ్యకాంక్ష, పదవీ వ్యామోహం, అధికారం—ఇలాంటి ఆలోచనలు తనకు ఇంతవరకూ కలగలేదు అటువంటి ఆలోచనలకే అవకాశం ఉండలేదు. విద్య, విద్య, గురు-శుశ్రూష, ఆశ్రమ-నియమావళి— ఈ పరిధిలోనే నడిచేవి ఆలోచనలు. కలిసినంగా ఉన్నా, ఈ దశే ఎంతో హాయిగా ఉండింది.

ఇప్పుడేనో ఆలోచనలు—దారీ తెన్నూ లేనివి, పిచ్చివి తలను తేనెటీగల్లా చుట్టుముట్టేస్తున్నవి.

ఆలోచనలు ఇలా వెర్రిగా ఉంటే తానేం చేయగలడు?

విజానికి తాను రాజయ్యే అవకాశం లేదే పరిస్థితిలో కాని, ఒక వేళ తాను రాజు కాగలిగితే?

తనకు కావలిసినంత ధైర్యం ఉంది.

సాహసం ఉంది.

తేజస్సు, గాంభీర్యం ఉన్నవి.

విద్యా, విచక్షణా ఉన్నవి.

సముద్రగుప్త మహారాజులా తానుకూడా ధర్మ పరిపాలన చేయగలడు.

యజ్ఞాలు చేయగలడు.

కవులను, కోవిదులను, కళాకారులను పోషించగలడు.

శత్రురాజులకు సింహస్వప్నం కాగలడు.

అవును, తనలో సమర్థత ఉన్నది—చంద్రగుప్త మహారాజు అన్న ఘన కీర్తి సంపాదించుకోవడానికి.

కాని. . . కాని, చంద్రగుప్తుడు మళ్ళీ నవ్వుకున్నాడు.

ఎందు కీ పిచ్చి పిచ్చి ఆలోచనలు?

తన భవిష్యత్తు బ్రహ్మదేవుడు ఏ విధంగా నిర్ణయించి ఉన్నాడో కాని, తన తండ్రి, రాజనీతి దురంధరుడు అయిన ఇభరస్వామి మాత్రం చక్కగా నిర్ణయించి పెట్టేశారు.

వారు గీసిన గీత దాటేమాత్రం దాటి తాను ఘటనా, ఘటనా సమర్థించడానికి వీలులేదు.

మరి ఇంక ఎందుకో ఈ ఆలోచనలు!

రాత్రి దాదాపు గడిచి పోతున్నది.

ఎక్కడో కోడి కూత.

ఆలోచనలు ఇంత సేపుగా తనకు నిద్ర పట్టనీయటం లేదు. ఇటువంటి ఆలోచనలకు తెల్లవారితే ఇరవై నాలుగంతం పరకూ అవకాశం లేదు. కాని. . . కాని, ఆలోచనలతో అలసి సొలసి ఉన్న మనస్సులు బరువుగా కాలుతున్నవి. అతను మెల్ల మెల్లగా నిద్రావస్థలోకి. . .

చంద్రగుప్తుడు గురువుగారి కుటీరాన్ని సమ్మార్జనితో పరిశుభ్రం చేస్తూ ఉన్నాడు.

ఇయుటిమండి అవ్యక్తమూ, అపరిచితమూ అయిన స్త్రీ కంఠం వినిపిస్తే, తాను సమ్మార్జనిని చేత బట్టుకునే ఇయుటకు వచ్చాడు.

ఎదురే యువతి—రాజకుమారిలా ఉన్నది—గురువుగారి పాదాలకు నమస్కారం చేస్తూ ఉన్నది.

"కల్యాణప్రాప్తిరస్తు!" గురువుగారు ఆశీర్వదిస్తున్నారు.

ఆమె సౌందర్యాన్ని తాను తదేకంగా వీక్షిస్తూ ఉండటాన్ని గురువుగారు గమనించి తనను దగ్గరకు పిలిచారు. తాను చేతనున్న సమ్మార్జనిని అక్కడే పడిపోవారి దగ్గరకు వెళ్ళాడు. గురువుగారు ఆ రాజకన్యకు తనకు పరిచయం చేశారు.

"ఈమె కుబేరనాగ. . ."

ఆమె సిగ్గుతో తల వంచుకున్నది.

తనకూ, కుబేర నాగకూ వివాహం జరుగుతున్నది. అందంగా అలంకరించబడిన వివాహవేదిక. ఆహూతులైన వందిరెండరో రాజులూ, మునులూ, పురప్రముఖులూ—అంతా కోలాహలంగా ఉంది. మంత్రపఠనాలు, మంగళవాద్యాలు.

మళ్ళీ దృశ్యం మారింది.

మధుర పరిమళాలు వెదజల్లే మల్లెల పానుపు మీద తాను కూర్చుని ఉన్నాడు. కుబేరనాగ అల్లంత దూరాన సిగ్గుతో తల వంచుకుని నిలబడి ఉంది. తా నామెను సమీపించాడు. ప్రేమతో ఆమెను తన బాహువుల్లోకి తీసుకుని, "కుబేరనాగా!" అనబోయిన అతని నోటనుండి అప్రయత్నంగా "ధ్రువదేవీ!" అన్న పేరు వెలువడింది. అంతే. తన బాహువులను విదిలించి కొట్టి కుబేరనాగ కాలనాగినిలా బుస కొడుతూ దూరంగా వెళ్ళి నిలబడింది.

వెంటనే అంతటా అంధకారం. అది అతనికి గాఢ నిద్రావస్థ.

దూరం నించి మంగళవాద్యాలు వినిపిస్తున్నవి. ఆ వాద్య ఘోష క్రమ క్రమంగా పెద్దదై అతనికి మెలకువ వచ్చింది. కన్నులు తెరిచాడు.

తన శయ్యకి ఇరు పక్కలా నందిమాగధులు నిలబడి అతనికి మేలుకొలుపు పాడుతున్నారు.

ఆశ్చర్యంతో చంద్రగుప్తుడు చటుక్కున లేచి కూర్చున్నాడు.

ఎదుట రామగుప్తుడూ, అతని పక్కన...

చంద్రగుప్తుడు నిర్నిమేషంగా చూస్తూ ఉన్నాడు.

ధ్రువదేవి ఎందుకో చంద్రగుప్తుణ్ణి పరిశీలనగా చూస్తూ ఉన్నది.

మధ్యను రామగుప్తుడు ఇబ్బందిగా నిలబడ్డాడు, రెండు, మూడు క్షణాలు.

"ఇదేమిటీ, పదినా, మరుదులు ఒకర్ని ఒకరు వింతగా చూచుకుంటున్నారు?" అన్నాడు.

చంద్రగుప్తుడు తేరుకుని లేచి నిలబడి తల దించుకున్నాడు.

"ఈ మరిదిగారిని ఇంతకు ముందు ఎక్కడో చూచిన గుర్తు. ఎక్కడ,ఎప్పుడు చూచానా అని ఆలోచిస్తున్నాను" అన్నది ధ్రువదేవి.

ఎంత మధురమైన కంఠస్వరం! మాటలు ఉచ్చరిస్తూ ఉంటే అధరాలు ఎంత పొందికగా కదులుతున్నవి! తన ధ్రువదేవి ఇంతకు ముందు చూచింది. బహుశా అనాడు?

"వీరు ఒకసారి ఈ ఆశ్రమానికి వచ్చారు. " ఎలాగో అనగలిగాడు చంద్రగుప్తుడు.

"కాను, జ్ఞాపకం వచ్చింది. నేను మా తాతగారి ఊరికి వెడుతూ దారిలో ఈ ఆశ్రమంలో శాండిల్య మహాముని దర్శించి వెళ్ళాను. వెడుతూ పల్లకీలో కూర్చుని, ఆశ్రమం వంక ఒకసారి చూశాను. గురువుగారి కుటీరం ముందు చేతిలో సమ్మార్జనితో. . ." ధ్రువదేవి నవ్వుకుంది.

జరిగిన కథ

మగధ సామ్రాజ్యాధిపతి సముద్రగుప్తుడు. యువరాజు రామగుప్తుడు. రెండవ కుమారుడు చంద్రగుప్తుడు సముద్రగుప్తుడు మృతి చెంది ఇంకా నలభైరోజులయినా కాలేదు—కాముది మహోత్సవం యథాప్రకారం జరపమని రామగుప్తుని ఆదేశం. రామగుప్తుని ధర్మపత్ని, రాణి సామ్రాజ్ఞి ధ్రువదేవిని చూస్తూ చంద్రగుప్తుడు గతం నెమరువేసుకొంటున్నాడు ..గుప్తుల కులగురువు శాండిల్యమహామునివద్ద శుశ్రూష చేస్తున్న కాలంలో సాకేత రాజనందన ధ్రువదేవి ఆశ్రమానికి వచ్చి, మహాముని ఆశీస్సులందుకొన్నది. చంద్రగుప్తుని మనసు దోచుకొని వెళ్ళింది. చంద్రగుప్తుని విద్యాభ్యాసం పూర్తి అయింది. రాజకీయ కారణాల మూలంగా ధ్రువదేవి, రామగుప్తుని భార్య అయింది. నాగవంశ రాజు గణపతి నాగేంద్రుని కుమార్తె కుబేరనాగతో చంద్రగుప్తుని వివాహం నిశ్చయించాడు సముద్రగుప్తుడు. శాండిల్య మహాముని, ఇభరస్వామి కూడా చంద్రగుప్తుని చిత్తక్షోభ గుర్తించారు. అనునయించారు. రాజ్యక్షేమం కోసం ధ్రువదేవిని మరిచిపొమ్మని హితవు చెప్పారు.

చంద్రగుప్తుని ముఖాన్ని శాలీనత అవరించింది.

"అప్పుడే అడుగుతున్నాను—ఎవరో ఈ మునికుమారుడు, ఇంత ముద్దుగా ఉన్నాడు! అని" అంది మళ్ళీ.

చంద్రగుప్తుడు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.

"ఆ ముద్దుల మునికుమారుడు ఇప్పుడు నా ముద్దుల మరిది అయినందుకు నా కెంతో ఆనందంగా ఉన్నది. ఇంక లేవండి, మరిదిగారూ, మీకు మంగళస్నానం చేయించాలి, పెండ్లి కొడుకును చేయాలి. పూజ్యులు అత్తగారు లేనందుకు ఈ శుభ సమయంలో ఆమె చేయవలిసిన ఘనలన్నీ నేనేగా చేయాలి?"

ఎంత ఉదాత్తంగా ధ్రవర్తిస్తున్నది! మాటాడుతున్నది ధ్రువదేవి.

కాని, ఆమె రూపలావణ్యాల మీద నుండి అతని దృష్టిని మరల్చుకోవడం కష్టంగా ఉన్నది చంద్రగుప్తునికి. అతని ఎదాకును, పాలుమాలికను గమనించిన రామగుప్తుడు—

"ఏం తమ్ముడూ, ఇంకా నిద్ర మత్తుగా ఉన్నదా? రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదా?" అన్నాడు.

చంద్రగుప్తుడు సిగ్గుపడి జారాడు.

"అబ్బే! మా మరిదిగారికి ఎంత సిగ్గు! అంతా తల్లిగారి పోలికలా ఉన్నది ముఖం. మీద కట్టు తీసివేస్తే ఈ సిగ్గుకూ, అందమైన ముఖానికీ. . ."ధ్రువదేవి కిలకిల నవ్వింది.

ఆమె పరిహాసధోరణి చంద్రగుప్తునికి బాగున్న కలిగించింది. ఇప్పుడే గదా తనతో పరిచయమైంది? ఇంతలోనే ఇంత చనువా?

"చూడు, మరిదీ, నేను కొత్తదాన్నని సంకోచపడకు. నిస్సంకోచంగా నాతో మాట్లాడవచ్చు. పద, పద. మహారాజా గారు తమ శిబిరంలో నీ కోసం నిరీక్షిస్తూ ఉంటారు." "నాన్నగారుకూడా వచ్చేశారా?"

"పాటలిపుత్రమే తరలి వచ్చింది. మా మరిది చంద్రగుప్తుని వివాహ మంటే మీమనుకున్నావు మరి?" అంటూ చంద్రగుప్తుని చేతిని నిస్సంకోచంగా పట్టుకుని ఇవతలకు తీసుకు వచ్చింది. చంద్రగుప్తుడు ఎలాగో అయిపోతూ ఆమెను అనుసరించాడు.

నిద్రవర్యులు స్తుతిప్రవచనాల చదువగా, నందిమాగధులు స్తోత్రపాఠాలు చేయగా, మంగళవాద్యాలు మోతగా చంద్రగుప్తుణ్ణి ఆశ్రమం నుండి ఇవతలకు తీసుకు వచ్చారు.

శాండిల్యమహాముని నిత్య విధులకు ఎలాంటి అంతరాయమూ వాటిల్లని విధంగా సముద్రగుప్త మహారాజ పరివారానికి నది సమీపంలో ఉన్న వన ప్రదేశంలో శిబిరాలు అంతస్తుల వారీగా ఏర్పాటు చేయబడి ఉన్నవి.

వీరంతా ఎప్పుడు వచ్చినట్టు, ఈ ఏర్పాట్లన్నీ ఎప్పుడు చేసినట్టు? ఆ కోలాహలమంతా చూసి చంద్రగుప్తునికి చాలా ఆశ్చర్యం కలిగింది.

శిబిరాలు సిద్ధం చేయవలసిన సిబ్బంది రాత్రి రెండవ జాములో వచ్చారు. కాగడాల సహాయంతో వేకువ జామున లోపల అన్ని ఏర్పాట్లూ చేశారు. సూర్యోదయం వేళ అందరూ వచ్చి చేరారు.

రాత్రి చాలా సేపు మేలుకునే ఉన్నా చంద్రగుప్తునికి ఈ గొడవ ఏమీ తెలియదు. అతని ఆలోచనలతో అతడు పరమతన్మయుడై ఎప్పుడో నిద్రలోకి జారిపోయాడు.

చంద్రగుప్తుడు తండ్రికీ, ఇభరస్వామికీ పాదాభివందనం చేశాడు. సముద్రగుప్త మహారాజు చంద్రగుప్తుణ్ణి లేవనెత్తి, అక్కున చేర్చుకుని అతని శిరస్సును ముద్దు పెట్టుకున్నాడు.

"నీ విద్య పూర్తి కావడమూ, నెంటనే నీకు వివాహం ఏర్పాటు కావడమూ నా కెంతో ఆనందంగా ఉన్నది. కుమారా" అన్నాడు సముద్రగుప్త మహారాజు, వాత్సల్యంతో.

చంద్రగుప్తునికి బాలుక చివరి వరకూ వచ్చిన ఏదో సమాధానం తండ్రి ముఖంలో గోచరమైన ఆనందరేఖను చూచి అలాగే ఆగిపోయింది.

ఈ విషయంలో తనకు ఆనందం ఎలాగూ లేదు. తండ్రికి కలుగుతున్న ఆనందాన్నికూడా తా నెందుకు పాడు చేయడం? చంద్రగుప్తుడు మౌనంగా ఉండిపోయాడు.

అతనికి శరీరం బడలికగా తోస్తున్నది. మనస్సులో ఏ ఉత్సాహమూ లేదు. జరుగుతున్న కార్యకలాపాల్లో నిర్లిప్తంగా పాల్గొంటున్నాడు.

ధ్రువదేవి మరిది పట్ల ఎంతో అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, అన్ని పనులనూ స్వయంగా పర్యవేక్షణ చేస్తున్నది.

వివిధ పరిమళ ద్రవ్య విశేషాలతో మేళవించిన నవ్వీట చంద్రగుప్తునికి మంగళ స్నానం చేయించింది.

మామన వస్త్రధారణ చేయించింది. కస్తూరితో సుందర కళ్యాణ తిలకం దిద్దింది.

బుగ్గన దృష్టి చుక్క పెడుతూ, "మరిదీ, నీకు నా దృష్టే తగిలేట్టు ఉంది. చెల్లెలు కుబేరనాగ చాలా అదృష్టవంతురాలు" అంటూ ఆతనికి దృష్టి పిరాతి తీసింది.

ధ్రువదేవి స్ఫురణతో అతని మనస్సు మైకంలో తేలిపోతున్నట్టుగా ఉన్నది. ఆమె ఊర్పులు అతని శరీరాన్ని పోకి పోకి ఏదో కలవరపెడుతున్నది.

అతని మనసులో ఏవేవో పిచ్చి యోచనలు వస్తున్నవి.

ధ్రువదేవిని ఆలింగనం చేసుకోవాలనీ, ఇంకా, ఇంకా ... ఇది మనో వ్యభిచారం.

తనలో తాను నవ్వుకున్నాడు.

"ఏమిటయా, మరిదీ, నేను వనపిట్టలాగా వాగుతూ ఉంటే, నీవు బిగుసుకుపోయి రాతి బొమ్మలా ఉలకవు, పలకవు. సరిలే, అంత బెట్టుగా ఉంటే ..."

చంద్రగుప్తుడు మళ్ళీ సిగ్గుపడిపోయాడు. తన ప్రవర్తన తనకే అసహ్యంగా తోస్తున్నది.

"ఏం మాట్లాడమంటారు?" ఎలాగో పెదవి విప్పగలిగాడు.

"అవునులే. వాతో ఏం మాటలు ఉంటాయి?" అంటూ ధ్రువదేవి చిరుకోపం ప్రదర్శిస్తూ ముంగమూతి పెట్టింది. "అన్నీ మీరే అంటూ ఉంటే, నేనేం చేయగలను?"

"ఒహో! అదా సంగతి! మా మరిది చాలా గడుసు వాడేనే! నీవే కల్పించుకుని మాట్లాడాలి—పాకు అది కాదా, వదినగారూ, ఇది కావాలి, వదినగారూ అని. నీవు 'వదినా' అని పిలుస్తూ ఉంటే నీవాలని నా కోరిక" అన్నది ధ్రువదేవి. అతని కళ్ళలోకి చూస్తూ.

ఎంతటి అనాయకురాలు! తన అంతర్యం తెలియక ఎంత నమ్మకంగా ప్రవర్తిస్తున్నది! తాను ఏది కోరినా ఇస్తుందా? అది మేర మీరిన కోరిక అయినా కూడానా? ఛీ...ఛీ! నీమిటి తన ఆలోచనలు?"

"అలాగే, వదినగారూ" అన్నాడు ధైర్యంచేసి.

"అదీ, అలా ఉండాలి. మనుషులు కలువుగోలుగా ఉండగలిగితేనే,జీవితంలో ఆనందం.

"తన మాటలో మీరు మగధ సామ్రాజ్ఞి అయిన తరవాత కూడా అనగలరా?" అన్నాడు ప్రయత్నంగా. వినకూడని మాటలు విన్నట్టుగా ధ్రువదేవి తన రెండు చేతులతో చెవులను మూసుకొని, "శాంతం, పాపం! సముద్రగుప్త మహారాజులు దీర్ఘాయుష్మంతులై ఉండాలి" అన్నది.

చంద్రగుప్తుడు ఉలిక్కిపడ్డాడు. తన మాటల్లో అవాంఛనీయమైన అశుభం ధ్వనిస్తుందని ఊహించలేదతడు. "క్షమించండి, వదినగారూ. నీదో మాటవరస కన్నాను" అన్నాడు.

అతని హృదయం నిజంగానే వరితపించింది.

పెళ్ళికొడుకైన చంద్రగుప్తుడు పెద్ద లందరికీ నమస్కారంచేసి ఆశీస్సులను పొందాడు. రామగుప్తుని పక్క నిలబడ్డ ధ్రువదేవికి నమస్కరించి ఆక్షతలు వేయించుకోక తప్పలే దతనికి.

శాండిల్య మహాముని, ఇభరస్వామి చంద్రగుప్తుణ్ణి ఆశీర్వదిస్తూ జాలిగా చూచారు. చంద్రగుప్తుడు తల వంచుకుని ఇవతలకు వచ్చేశాడు.

(సశేషం)

పెళ్ళి సీనియర్

—బొల్లిముంత నాగేశ్వరరావు

'అందరూ అదేదో నా చేతకూడా అనిపించాలి!' శ్రీవారు కోపగించారు.

'ఏమిటండి ?'

అది' అనగానే—

'అదే—ఆడవాళ్ళ అలంకరణ. అది పూర్తయ్యేసరికి అక్కడ సినిమాకూడా పూర్తవుతుంది. ఇంతకూ నువ్వు మొదటి ఆటకా, రెండో ఆటకా?' అన్నారు.

'అంటే?'

'ఆఁ. ఏమీలేదు. అడవాళ్ళు మొదటి ఆటకు మొదలెట్టి రెండో ఆటకు తేల్చుతారేమో అని.'

'అబ్బ! మొత్తానికి అందరు మగవాళ్ళలా మీరూ అన్నారన్న మాట! ఏముందిలెండి? తయారుకండి' అన్నాను. వెంటనే మేమిద్దరమూ రోడ్డు మీద కొచ్చేశాం. మేము పిలవకుండానే మా ఎదురుగా ఓ రిక్షా మనిషి—'కావాలా, బాబూ?' అంటూ ఆగాడు. 'మరేమో యేం తీసుకుంటావ్?' ఆయన అడిగారు.

'ఎంతేముంది, బాబూ! మీ ఇష్టం మొచ్చినం తివ్వండి!'

'అమ్మా—అలా కుదరదు. మీ కున్న లక్షణమే అంత. తీరా పోలు దగ్గర సేవీ పెడతారు. ఇంత మాకు గిట్టదు ఇంకో అర్ధ రూపాయో, రూపాయో ఇవ్వగలని గొడవ చేస్తారు. కాబట్టి ముందే చెప్పేయ.'

'రూపాయికి పోతాను నియ్యమొత్తున్నాణ్ణి. మొన్న కొత్తిక గారి వారిల దెబ్బలకి తంటాలన్నీ నాకు తుంబాయని సేవర్లన్నీ రాశాణ్ణి. ఇంకా పోలిదుకూడా దొరుకుతయ్యో, తొరకవో. ఇంతకీ మీ రేక కెళ్ళాలి?' అంటూ కాస్త అర్జిక కాప్రిస్తూ, చేత వస్త్రిని తీసి తోళ్ళని రిక్షా మనిషి అడిగారు.

'వెంకటేశ్వర టాకీకి.'

'ఆ డొక్కు పోలుకా? !'

'డొక్కు పోలేమిటిరా?'

'అబ్బా మీ మంతా డొక్కు పోలంటాం కెంజీ. ఆ కాలిల సొంటు దగ్గరే కదండీ?'

'ఆఁ. అదే'.

'అయితే, ఓ డెబ్బలు ప్రైవ తీయండి, బాబూ!'

మాటలుకూడా కలుపుతూ మా శ్రీవారు, నేను రిక్షాలో. పిలుపులే సీటే ఇవ్వలేదు అన్నట్టు కాదు. ఆమెప్పుడు డొక్కుంటో, ఎప్పుడు కదులుతుందో తేలా తెలుస్తుంది? పోయిగా రిక్షాలో పోయాంత్రం అరు గంటల పట్టకాన్ని చూస్తూ, కుదుపులుతూ వెళ్ళవచ్చు. అనుకున్నాం. ఆ రిక్షా మనిషి మా కెంతో మంచి వాడులా కనిపించాడు. మనిషి స్వభావమే అంతకాబోలు. వాడు ఎక్కువ అడిగితే వింత ఆశ పెడుతు కనుకనే వాళ్ళం. తక్కువకు తీసుకెళుతున్నాడు కాబట్టి చాలా మంచి వాడు!

'హలో, డ్రైవర్!' ఎవరిదో కేక. వెంటనే మా వారు రిక్షా ఆపించారు. అవ పిలవకపోతే మనుషులకు కనీసం బుద్ధికూడా ఉండ దనుకుంటాను. లేకుంటే ఏమిటి? ఏదో పెళ్ళాంతో సినిమాకి పోతున్నారు కదా? ఇప్పుడే కావలసి వచ్చిం దీయన 'హల్లో' కేకలు! వా మనుషు మా దగ్గరి కొచ్చేమనిషి వంక చూస్తూ విసుగు చెందింది. ఆ మనిషి దగ్గరికొచ్చి, 'బాబో' ఏ కోపమే వంపించాడు. నీ ఇల్లు ఫలానా చోట అని తెలిసి బయలుదేరాను. ఆయన కేవు సెంపట్ట. ఏదో అర్జెంటు పనిమీద స్వగ్రామం వెళ్ళవలసి వచ్చిందట. ఈ కాగితం నీ తిప్పి, రేపు ఇన్‌ఛార్జి నిమ్మల్ని ఉండమని, సెలవు నీవూ పెడతావేమోనని ముందు జాగ్రత్తగా పన్ను పంపారు. మరి నీనిమా కైనా పోదాం అలుండదనుకుంటాను. పోయి రా' అంటూ గడగడా చెప్పేశాడు.

'సరే. వస్తాం' అని అతనికి చెప్పి, మా రిక్షా మనిషితో—'సినీయర్‌వోయ్' అన్నారు.

'పోదాం! ఎంత అవసర ముంటేనో ఆపాడు. గడగడా రెండుముక్కలుచెప్పి తొందరలో తెల్పాడు. మంచి మనిషి!' నా మనసు అనుకుంది. ముందుగా కోపంవాటం. వెంటనే పంతో ఎం తంగటం—మనకు పనే తొందరపాటు పనే కాబోలు. నీనేనో మనసులో దగిలే ఆలోచన ఆలో చిస్తా రిక్షా పోలు దగ్గరికి చేరింది.

రిక్షా మనిషన్నట్టు ఆ పోలు పాతది. చిట్టిన పోలు కావటం చేత దానికి 'శ్రీ వెంకటేశ్వర టాకీస'ని పేరుపెట్టారు. అదీకాక కాపులగుంట పరిసర ప్రాంతం అంతా కాపులగుంట గానే ఉంటుంది. పట్టణ మంతా ఆభివృద్ధులువా, ఆ ప్రాంతం మాత్రం అభివృద్ధి కాలేదు. పోలు పాతదే అయినా, కొత్త సినిమాల మొదటి రిలీజు దానిలోనే వస్తాయి. ఎప్పుడు చూసినా పోలు కిక్కిరిసి ఉంటుంది. మరి డబ్బులలా వస్తున్నా, పోలు తుజమాని దాన్ని కాస్త కూడా బాగుచేయడు. కారణం ఆ పోలు తుజమాని కేవో దుర్వ్యసనాలున్నాయని చెప్పుకుంటారు.

ఇప్పుడు కార్నర్ ఎయిర్‌కండిషన్డ్ థియేటర్స్‌కి పేర్లు కూడా వచ్చే. 'తిర్వతి', 'మదన', 'అప్సర' దేవేంద్రుని ఉంపుడు గత్తెల పేర్లు. విలాసాన్ని ప్రతిబింబించటానికి అదొకా పేరు ఆ పేర్లను పెట్టుకుని ఉంటారు. కానుంటే దేవుడి పేర్లతో అక్కడా ఇక్కడా ఈ డొక్కు పోళ్ళు మిగిలాయి. రిక్షా మనుషులు పీటే పేర్లనుకూడా మరిచిపోయి డొక్కు పోళ్ళనీ, తుక్కు పోళ్ళనీ పిలుస్తారు.

రిక్షావాడు రెండు టిక్కెట్లు తీసుకుని లోనికి పోయాం. కొత్త అట! వచ్చి రెండు రోజులే కావటం చేత పోలంతా కిక్కిరిసి ఉంది. ఏదో రిజర్వు చేస్తున్నారు. జనం తుంటలు చేస్తున్నారు. ఆ పోలుకు బాల్కనీ లేదు. ఎందుకు లేదని ఎవరూ ప్రశ్నించరు. దాన్ని చూస్తే బాల్కనీ మాకేం గుర్తుకు రాదు.

మా కెక్కడో ఆఖరి వరసలో గోడ నుండి నాలుగు సీట్లకి ఇవతలగా సీట్లు దొరికాయి. ఆ కాలుగు సీట్లలోనూ ఆడవాళ్ళే ఉన్నారు. వారిపైపున నేను కూర్చుని, మా వారికి నా ఎడమ చేతి వైపు సీటు ఇచ్చాను.

సినిమా చాలా బాగుందని జనం చెప్పుకుంటున్నారు. కొత్త డైరెక్టరు పిక్చర్‌ను చాలా వెరైటీగా తీశాడని చెప్పుకుంటున్నారు. వెరైటీ పిక్చర్ చూడాలంటే నాకా సరదాగానే ఉంటుంది. ఎప్పుడూ హీరో, బకపిట్, హీరోయిన్—ప్రేమ ... ...చూసీ చూసీ విసుగెత్తి పోతుంది. కథ నీ ... ... తెలిసిపోతుంది. అదీకాక నీ పాత్ర ఏ సందర్భంలో ఏం మాట్లాడతాడో చూపే జనమే అతనితోబాటు అనేస్తున్నారు. ఈ రచయితలు కాస్త కొత్తగా ఎందుకు వ్రాయరో అన్న అర్థం కాదు. శిక్షణ పొందిన స్టైనికులు అడుగులు వేసినట్టు వీరు మాటలు వ్రాయటం అన్న కాస్త వెరైటీ ధోరణి వింద మంటే చస్తే దొరకటంలేదు.

వారు మాత్రం ఏం వ్రాస్తారు? ఎన్నని వ్రాస్తారు? వ్రాసిందే వారు వ్రాస్తూంటారు. ఈ జనం సరదాగా చూసిందే చూస్తూంటారు.

ఈ పాత తరం రచయితల్నీ, డైరెక్టర్లనీ కొన్నాళ్ళపాటు కొంచెం దూరంగా పెట్టి, నేటి యువతరానికి ఈ ఫీల్డ్‌లో చోటిస్తే కొత్తదనం అన్నదన్నా వస్తుందేమో? అలాంటి మార్పు చాలా అవసరంగా వచ్చేదే తప్ప అనుకున్న పళంగా వచ్చేది కాదు. ఏవేవో భావాల్ని మనసు సీరియస్‌గా ఆలోచిస్తూంటే పిక్చర్ మొదలయింది. తు ఫెస్ అకిడికి పాడైన పంట పొలాల్ని ముందుగా భారత్ ఫిల్మ్ డివిజన్ వారు చూపించారు. ఎన్నో పంట కొచ్చిన అరటి తోటలు, చెరుకుతోటలు పాడై పోయాయి. వరి పొలాలు మునిగి కనపడటం లేదు. రైతులు దీన వదనాలతో అధికారులకు తమ కు జరిగిన నష్టాల్ని వివరిస్తున్నారు. చూడటానికి హృదయ విదారకంగా ఉంది.

అదయిపోయాక ఏవో అడ్వర్‌టైజ్‌మెంటు తాలాకు ట్రయల్స్ వేశారు. తర్వాత అసలు సినిమా మొదలయింది. కథలోని నటీనటు లందరూ కొత్త వారే. వారికి మేకప్ లాంటివి వాడలేదనీ, పాటలు లేవనీ మాకు ముందుగానే తెలియటం వేత కథా గమనాన్ని శ్రద్ధగా తిలకించటం మొదలెట్టాను.

కొంతభాగం కథ వెగటిన్‌లోనే నడిచింది!

ఇంటర్‌వెల్ అయింది. దనమంతా మొదటి భాగం చాలా బాగుందనీ, రెండోభాగం కూడా అంతకంటే బాగుంటుందనీ చెప్పుకుంటూ బయటికి పోయారు. మా వారు కూడా బయటికి పోతున్న సందర్భంలో — —

"ఏమండీ! వెగటిన్‌లో ఎందుకు తీస్తారు?" అని ప్రశ్నించాను.

"కథాగమనంలో సామాన్య విషయాలు కావ